విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 23, ఫిబ్రవరి 2025

పి 4 సర్వేకు సహకరించాలి

విశాలాంధ్ర-నార్పల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) సర్వేకు మండలం లోని ప్రజలందరూ వాస్తవ సమాచారాన్ని సచివాలయ ఉద్యోగులకు అందించి సహకరించాలని ఎంపీడీవో శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మండల గ్రామస్థాయి నుండి నిరుపేదలైన ప్రజలకు, సంఘంలో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక మౌలిక సదుపాయాలు కల్పించడం ఈ సర్వే ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలు యధావిదంగా ఉంటాయని ఎటువంటి అపోహాలు పెట్టుకోవద్దన్నారు.

తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-తాడిపత్రి : మండలంలోని గంగాదేవి పల్లి గ్రామంలో శనివారం ఉద్యాన శాఖ అధికారిని ఉమాదేవి ఆధ్వర్యంలో పండ్ల తోటల్లో యాజమాన్య పద్ధతులపై, ఎస్సీ రైతుల పథకాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవికె రెడ్డిపల్లి శాస్త్రవేత్త శ్రీమతి జి.త్రికాల మాధవి హాజరై ఆమె మాట్లాడుతూ ఉద్యాన పంటలైన మామిడి, సపోటా, అల్లనేరుడు పంటలపై యాజమాన్య పద్ధతుల గురించి చెప్పారు. అలాగే మామిడిలో తేనె మంచి పురుగు, ఫ్రూట్ ఫ్లై గురించి చీడపీడల యాజమాన్యం పద్ధతులు రైతులకు తెలియజేశారు. మామిడిలో తామర పురుగు, తేనె మంచు పురుగు, అధికంగా ఉన్నప్పుడు పిప్రోనీల్ 2 ఎంఎల్, ఎసిఫేట్ 1.5 గ్రా. లీడర్ నీటి కలిపి పిచికారి చేయాన్నారు. సపోటాలో కాయ తొలిచే పురుగు నివారణకు క్లోరిపైపాస్ 2ఎంఎల్ లీటర్ నీటి కలిపి చిగుళ్ళు కొమ్మలు పూర్తిగా తడిచేలాగా పిచికారి చేయాలన్నారు. ఉద్యాన అధికారి ఉమాదేవి మాట్లాడుతూ మామిడి తోటల్లో కాయలు నిమ్మకాయ, కోడిగుడ్డు సైజులో ఉన్నప్పుడు గాలి చొరబడకుండా తొడిమ వరకు కవర్లు కడితే ఊజి ఈగ, తేనె మంచి పురుగు, మచ్చలు, తామర పురుగుల నుంచి రక్షణ ఉంటుందన్నారు. ఒక్కొక్క కవర్ 2 రూపాయలు కాగా 50 శాతం సబ్సిడీతో గరిష్టంగా ఒక హెక్టారుకు 10వేల రూపాయలు రాయితీ వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కె అధికారిని సంయుక్త పాల్గొన్నారు.

చిన్నారులను భావి పౌరులుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు నాల్గవ రోజు జ్ఞాన జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ మల్లికార్జున మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రీ ప్రైమరీ స్కూల్లో బోధించడానికి జ్ఞాన జ్యోతి 120 రోజుల కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలందరికీ విద్యశాఖ ఆధ్వర్యంలో శిక్షణా ఇస్తామన్నారు. శనివారం మేదోఅభివృద్ధి సామాజిక సృజనాత్మకత పై వివిధ రకాల పేపర్లతో బొమ్మల తయారీ చేయించి బోధనపై శిక్షకులు మధు, రమేష్, యూసఫ్ భాష, సూపర్వైజర్లు గీత, శాంత కుమారి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు.

జ్ఞాన జ్యోతి శిక్షణ ముగింపు

విశాలాంధ్ర, శెట్టూరు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞానజ్యోతి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రీ ప్రైమరీ స్కూల్లో బోధించడానికి జ్ఞాన జ్యోతి 120 రోజుల కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలందరికీ విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సిద్ధార్థ్, మంజునాథ్, మురళి, సూపర్వైజర్ రాధమ్మ, అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ అంగన్వాడి యూనియన్ నాయకులు అపర్ణ, శకుంతల పాల్గొన్నారు

ముగిసిన కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర, బొమ్మనహళ్.. బీసీ కార్పొరేషన్ కింద స్వయం ఉపాధి సబ్సిడీ రుణాల కోసం జరిగిన ఇంటర్వ్యూలు శనివారంతో ముగిశాయి. మంజూరు చేసిన యూనిట్లకు గాను మండలంలోని 15సచివాలయాల పరిధిలో 322మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. రెండ్రోలపాటు జరిగిన ఇంటర్వ్యూలకు మొత్తం202 మంది హాజరయ్యారు. మండల వ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ కింద 43 యూనిట్లు, కాపు యూనిట్లు 7, ఈబీసీ యూనిట్లు రెండు, కాపు 1, రెడ్డి ఒకటి, యూనిట్లకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గౌరీ శంకర్ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

4 నుంచి గవి మఠం మహా రథోత్సవం..

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో వెలిసిన గవి మఠం చంద్రమౌళీశ్వర స్వామి మహా రథోత్సవ ఆహ్వాన పత్రికలను శనివారం గవి మఠం పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్ర మహాస్వామి, దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ కె.రాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ మార్చి 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు గవి మఠం బ్రహ్మోత్స వాలు జరుగుతాయన్నారు. 4న కంకణధారణ కార్యక్రమంతో ప్రారంభమవుతుందని 5న నాగాభరణ ఉత్సవం, 6న నెమలి వాహనోత్సవం, 7న స్వామి వారి అడ్డ పల్లకీ ఊరేగింపు, ఐరావతి వాహనోత్సవం జరుగునని 8న బసవేశ్వర ఉత్సవం 9న మహా రథోత్సవం కార్యక్రమం10న లంక దహనం, 11 అశ్వ వాహనోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. కళ్యాణ స్వామితో పాటు గవి మఠం ఏజెంట్ రాజన్నగౌడ్, ఆలయ సిబ్బంది నారాయణస్వామి, గోపి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని నంద్యాల రోడ్డు, కడప రోడ్డు, యల్లనూరు రోడ్డు తదితర ప్రాంతాలలో ఈనెల 23వ తేదీ విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులకి తెలియజేస్తున్నామని విద్యుత్ అధికారి వీరాంజనేయ రెడ్డి పేర్కొన్నారు. కావున వినియోగ దారులు ఈఅసౌకర్యానికి సహకరించాలని కోరారు.

హంద్రీనీవా కాలువ సామర్థ్యం 10 వేల క్యూసెక్కులకు పెంచాలి

- రూ. 6 వేలకోట్ల విడుదల చేయాలి
- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుతల మల్లికార్జున

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం : అనంత కరవు జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీరుతో పాటు జిల్లా అంతటా తాగునీటిని అందించాలని శనివారం రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుతల మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కడప నగరంలోని హరిత ఫంక్షన్ హాల్‌లో జరిగింది. మహాసభల సందర్భంగా ముఖ్యఅతిథుల్లో ఒకరైన మల్లికార్జున మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో హంద్రీనీవా కాలువ కింద ఉన్నటువంటి రైతులకు ఉరితాడు బిగించినట్లు హంద్రీనీవా కాలువకు ఇరువైపులా లైనింగ్ పనులు చేపట్టడం చాలా దారుణమన్నారు. వెంటనే హంద్రీనీవా కాలువ లైనింగ్ పనుల కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 404/405 రద్దు చేయాలని రాయలసీమ ప్రాజెక్టుల మహాసభలో మల్లికార్జున తీర్మానము ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాన్ని సమావేశం ఏకంగా ఆమోదించింది.

కడప నగరంలో జరిగిన ప్రాజెక్టుల మహాసభలకు అధిక సంఖ్యలో అనంతపురం జిల్లా నుంచి రైతులు తరలివెళ్ళారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.చిన్నప్ప యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి నీళ్ళపాళరామాకృష్ణ, రైతు సంఘం నాయకులు టి.నారాయణస్వామి, బండి రామకృష్ణ, నాగేష్, వెంకటరాముడు,మధు, మహిళా రైతు నాయకురాళ్ళు లలీతమ్మ తరలివెళ్ళారు.

మధ్యప్రదేశ్ గ్యాంగ్‌ను పట్టుకున్న సిఐకు సిపిఐ అభినందనలు

సిఐకు పుష్పగుచ్ఛాలు అందిస్తున్న సిపిఐ నాయకులు

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : దేశంలో మోస్ట్ వాంటెడ్ గా ఉన్న మధ్యప్రదేశ్‌కు చెందిన ధార్ గ్యాంగ్‌ను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఇటుకలపల్లి సిఐ హేమంత్ కుమార్‌ను సిపిఐ నాయకులు అభినందించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, అనంతపురం మండల కార్యదర్శి రమేశ్, సహాయ కార్యదర్శి నరేష్‌లు శనివారం ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి సిఐ హేమంత్‌కుమార్ పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ తాము ప్రజాపక్షాన కోసం నిరసన కార్యక్రమాలు చేస్తుంటామన్నారు. అయితే ఉద్యమబాటలో వున్న వారికి హేమంత్‌కుమార్ నుండి సహకారం ఉంటుందని ఏనాడు ఉద్యమానికి అడ్డుతగిలిన రోజు లేదన్నారు. ప్రజల కోసం ఉద్యమించి వారిని అభినందించారని మల్లికార్జున తెలిపారు. పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి పనిచేస్తుంటారని గుర్తుచేశారు. అలాంటి వారిలో ఇటుకులపల్లి సిఐ హేమంత్‌కుమార్ కూడా ఒకరు అని అన్నారు.

అవుట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలి..

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

విశాలాంధ్ర అనంతపురం .. కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అనంతపురం ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని శనివారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం 26 వేలు కనీస వేతనం ఇవ్వాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం అమలుచేయడం లేదన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆప్కాస్ రద్దు చేస్తామని ప్రయివేటు ఏజెన్సీలకు అప్పచెప్పుతామంటున్నారు. ఆ పద్ధతి మానుకొని ప్రభుత్వ శాఖలే వేతనాలు ఇవ్వాలన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అసంఘటిత కార్మికులైన హమాలీ, ఆటో, వీధివ్యాపారు లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయా లన్నారు. ఇతర కార్మికుల సంస్యలపై ఈ నెల 22,23,24 జరగాల్సిన ఏఐటీయూసీ జిల్లా శిక్షణా తరగతులు మార్చి 22,23, 24 తేదీలకు మార్పు చేస్తూ సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు, మున్సిపల్, మెడికల్ కార్మికుల సమస్యలపై దశలవారీ ఆందోళనలు చేపడుతున్నా మన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కృష్ణుడు, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు,జిల్లా కార్యదర్శులు చిరంజీవి, రాజులు పాల్గొన్నారు.

ఇంటింటి చెత్త సేకరణకు ప్రత్యేక డ్రైవ్..

విశాలాంధ్ర, ఉరవకొండ, ఉరవకొండ మేజర్ పంచాయితీ పరిధిలోని నెహ్రూ నగర్, సత్యనారాయణపేట ప్రాంతాల్లో 22, 23 తేదీల్లో ఇంటింటి చెత్త సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. శనివారం ఆయన చెత్త సేకరణ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరచడం, చెత్తను సమర్ధవంతంగా సేకరించడం ప్రజల్లో అవగాహన కల్పించాలని ఉద్దేశంతో పంచాయతీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి భాగస్వామ్య విధానంలో చెత్త సేకరించనున్నారని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేయడం, తడి, పొడి చెత్త విభజన వంటి అంశాలపై ప్రజలకు మార్గదర్శకాలు సూచిస్తున్నట్లు తెలిపారు. పట్టణ వాసులు తమ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని, నిర్దేశిత రోజుల్లో చెత్తను సకాలంలో అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే పట్టణం పరిశుభ్రతా ప్రమాణాలను అందుకోగలదని, అందరూ సహకరించాలని కార్యదర్శి పిలుపునిచ్చారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

పోలీస్‌శాఖ అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం: సైబర్ సురక్ష (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శెట్టూరు, వజ్రకరూరు, యల్లనూరు పోలీస్ స్టేషన్ల పరిధిల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై పలు కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన చేపట్టారు. ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు డిజిటల్ వాహనాల ద్వారా సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వెండి తెర ద్వారా అవగాహన కార్యక్రమానికి పోలీసు శాఖ చేపట్టిన కార్యక్రమానికి విద్యార్థుల్లోనూ,ప్రజల్లో మంచి స్పందన లభించింది. నిరక్షరాస్యుల్లో సైతం అర్థమయ్యేలా డిజిటల్ వాహనాల ద్వారా వీడియోలు చూయించారు. ముఖ్యంగా ... డిజిటల్ అరెస్టు, ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్, క్రిప్టో, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్, యుపిఐ ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్, టాస్క్, జాబ్ ఫ్రాడ్.. ఫ్రాడ్, ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్‌పై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయించి వివరిస్తున్నారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి... సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. మీరు సైబర్ మోసగాళ్ళ బారిన పడ్డార వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు..

ఐదేళ్లలో ఎన్నిసార్లు బడ్జెట్‌లో నగరానికి నిధులు కేటాయించారు

మేయర్ వసీంకు టీడీపీ మైనార్టీ నాయకుల సూటి ప్రశ్న

విశాలాంధ్ర -అనంతపురం అర్బన్ : అనంతపురంకి నిధులు ఇవ్వాలని ఏరోజైనా... మేయర్ వసీం కాని, అనంత వెంకటరామిరెడ్డి కాని అప్పటి ముఖ్యమంత్రి జగన్‌ని అడిగారా అంటూ అనంతపురం జిల్లా మైనార్టీ విభాగం నాయకులు ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో నగరానికి నిధులు తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటికి మేయర్ వసీం సూచించడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ కార్యాలయంలో మైనార్టీ నాయకులు సైఫుద్దీన్, ఫిరోజ్ అహ్మద్, ఇస్మాయిల్, ముక్తియార్, ముస్తాక్, ఖలందర్ లతో పాటు ఇతర ముఖ్య నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్ మాట్లాడుతూ ఐదేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎంత బడ్జెట్ తెచ్చారో కూడా సమాధానం చెప్పాల్సి ఉంటుంది అన్నారు. డివిజన్ కి 25 కోట్లు తెచ్చి ఉంటే మీరు ఎందుకు 23 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారని ప్రశ్నించారు. మీకు ఎమ్మెల్యే దగ్గుపాటికి సలహాలు ఇచ్చే స్థాయి లేదంటూ విరుచుకుపడ్డారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబుకు మూడుసార్లు అభ్యర్థించారని ఈ బడ్జెట్‌లో దీనిపై నిర్ణయం ఉంటుందన్నారు. నగరానికి మూడు నెలలు మురుగు నీరు తాగించిన మీరు ఎక్కడ.. వేసవి రాకముందే తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ఎక్కడ అని ప్రశ్నించారు. టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్ మాట్లాడుతూ అమూల్ బేబీగా పేరు ఉన్న వసీం తన అంకుల్‌తో కలిసి ఏరోజైనా నిధులు కావాలని అసెంబ్లీ వరకు వెళ్లారా అని నిలదీశారు. జగన్ అపాయింట్మెంట్ కూడా సాధించలేని మీరు ఎమ్మెల్యే దగ్గుపాటికి సలహాలు ఇవ్వడం సరైంది కాదన్నారు. మీ పార్టీలో ఎంతోమంది సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ దొడ్డి దారిన మేయర్ అయిన వసీంకు ఏమాత్రం రాజకీయ అవగాహన లేదన్నారు. ఏడు నెలల్లోనే ఎమ్మెల్యే దగ్గుపాటి రూ.50 కోట్లు అనంతపురం నగరానికి నిధులు తెచ్చారన్నారు. అదే మీరు ఐదేళ్లలో నగరంలో ఒక రోడ్డు, డ్రైనేజీ అయినా నిర్మించారా చెప్పాలన్నారు. డంపింగ్ యార్డ్‌లో 26 కోట్ల మేర అవినీతి జరిగిందన్నది వాస్తవం కాదా అంటూ నిలదీశారు. నాలుగు సార్లు ఎంపీ, ఒకసారి ఎమ్మెల్యే అయిన వెంకటరామిరెడ్డి నగరానికి ఏం చేశారో ఎమ్మెల్యే దగ్గుపాటి మొదటి సారి గెలిచి ఏం సాధించారో చర్చించడానికి సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇస్మాయిల్ మాట్లాడుతూ దొడ్డి దారిన మేయర్ అయిన నువ్వు ఏ రోజైనా ప్రజా సమస్యల గురించి పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డిపిఆర్ ఇప్పటికే పూర్తయిందని ,నడిమివంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ కు బడ్జెట్లో నిధులు కూడా కేటాయిస్తారన్నారు. ఏదైనా మాట్లాడే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని అన్నారు

ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతోనే మౌలానా అబుల్ కలామ్ విగ్రహం ఏర్పాటు

విశాలాంధ్ర,-అనంతపురం అర్బన్ : అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతోనే భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేశారని.. టీడీపీ మైనార్టీ విభాగం నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ కార్యాలయంలో అబ్దుల్ కలామ్ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ విభాగం నాయకులతో పాటు ఇతర విభాగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం స్వతంత్ర ఉద్యమంలో , దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గ్రామ స్థాయి వరకు విద్యా వ్యవస్థను తీసుకెళ్లారన్నారు. మైనార్టీలకు ఆరాధ్యుడిగా అబుల్ కలాం ఉన్నారన్నారు. గతంలో రోడ్డు విస్తరణలో భాగంగా అనంతపురం నగరంలో కలాం విగ్రహాన్ని తొలగించారని అసలు ఆ విగ్రహం ఎక్కడ పెట్టారో కూడా చెప్పలేదన్నారు. అర్బన్ ఎమ్మెల్యేగా దగ్గుపాటి రావడంతో ఆయన చొరవతో విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మైనార్టీల పక్షపాతిగా ఉన్నారని అన్నారు. గతంలో జగన్ రెడ్డి ప్రభుత్వం మైనార్టీల పథకాల్ని రద్దు చేశారని విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్‌బోర్డు బిల్లుకు మేము వ్యతిరేకమని చంద్రబాబు గతంలోని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారమ్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు తాజుద్దీన్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, టిడిపి నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు పాల్గొన్నారు.

దారికి అడ్డంగా విద్యుత్ స్తంభాలు..

భయాందోళనలో కణేకల్ గ్రామస్తులు

విశాలాంధ్ర-కణేకల్లు : కనేకల్ గ్రామం ఊరి మధ్యలో ప్రధాన మూడు దారులు కలిసే చోటున అనంత గ్రామీణ బ్యాంకు ఎదురు గా విద్యుత్ స్తంభాలు గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారాయి. సిమెంటు రోడ్డు వేసినప్పటి నుంచి స్తంభాలు ఇప్పటికీ అలాగే ఉన్నాయి అక్కడ, పాత స్తంభం రోడ్డు మధ్యలోన అలాగే ఉన్నది, కొత్త స్తంభం కూడా రోడ్డు పక్కనే ఉన్నది. విద్యుత్ తీగలు కొత్త స్తంభానికి అమర్చడం మరిచిపోయినట్లున్నారు పాపం విద్యుత్ అధికారులు. విశాలాంధ్ర విలేఖరి విద్యుత్ కేంద్రం ఏఈ, శంకరు దృష్టికి గతంలో తీసుకెళ్లగా తొందరలోనే ఈ పనులు చేస్తామని తెలిపారు.. కానీ ఇంత వరకు అతీగతీ లేదు. రోజులు వారాలు సంవత్సరాలు గడుస్తున్నా పాత విద్యుత్ స్తంభాలు మాత్రం రహదారి మధ్యలో ప్రమాదకరంగా మారాయి. వీటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. అలాగే ఆసుపత్రి దిగువ వద్ద ఉన్న విద్యుత్ స్తంభం కూడా కింద భాగంలో చీలి ప్రమాదకరంగా తయారైంది. ఈ విద్యుత్ స్తంభం తీసివేసి కొత్తది వేయించాలని అక్కడున్న ప్రజలు కోరుతున్నారు. గ్రామీణ బ్యాంకు ఎదురుగా రోడ్డు మధ్యలో ఉన్న స్తంభం ఏ రోజుకైనా ప్రమాదమేనని అలాగే విద్యుత్ తీగలను కొత్త స్తంభానికి అమర్చాలని, పాత స్తంభాన్ని వెంటనే తొలగించాలని కోరుతున్నారు. ప్రజలకు ఎటువంటి అపాయం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం ..

- ఎమ్మెల్యే పరిటాల సునీత
- అయ్యవారిపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

విశాలాంధ్ర-రాప్తాడు: సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మండలంలోని అయ్యవారిపల్లిలో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే పరిటాల సునీత భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలలలోపే సీఎం చంద్రబాబు మార్క్ కనిపిస్తోందన్నారు. గత కొన్నేళ్లుగా రోడ్డు సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు ఎమ్మెల్యేకు విన్నవించుకోగా దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి జిల్లా పరిషత్ 15వ ఆర్థిక కమీషన్ ద్వారా నిధులు తీసుకొచ్చామన్నారు. గతంలో అనేక గ్రామాల్లో రోడ్లు లేక, ఒకవేళ ఉన్నా అవి గుంతలమయం కావడంతో చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించిందని, ఇందులో మొదటి ప్రధాన్యత రోడ్ల నిర్మాణాలకే ఇచ్చిందన్నారు. అందుకే రాప్తాడు నియోజకవర్గంలో చాలా గ్రామాలకు రోడ్లు వచ్చాయన్నారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు పెద్దఎత్తున వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.విజయలక్ష్మి, మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి, కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, పీఆర్ డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ కిషోర్, సర్పంచ్ శశికళ, ప్రసన్నాయపల్లి శీనా, ఫీల్డ్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS:: GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE. No. 121/2023
Between:
M/s. Chalapathi Chit Fund (P) Ltd., Guntur Rep. by its Manager/Foreman, Guntur. ...Disputant
Vs.
Mrs. Vigrahala Meena Kumari & 4 Others. ....Opponents
To,
Opp.No-2: Mr. S. Sunny David S/o.Yesu Dasu, W/as. Points Man B, S.C. Railway, Guntakal, Emp No.24511040081, O/o. S. M.R.1O1 ASPARI, S.C. Railway, Guntakal (Po), Ananthapur Dt.
Opp.No-5: Mr. Nadipi Rudra Prasad, S/o. Raja Ratnam, Prop:Fashion Feet, Tilak Road, Tirupathi.R/o.D.No.20-512, Satyanarayana Puram, Tirupathi.
Please take notice that the above Dispute is filed against Opponent No.2 and 5 of you and 3 others for Recovery of Claim Amount and the same is posted on **11.03.2025** for the Appearance of yours Before the Hon'ble Deputy Registramof chits, Guntur at **10.30 a.m.** If you fail on that day the matter will be heard and decided ex-party basis on the material available.
(By the order of The Deputy Registrar of Chits)
Foreman/Manager
M/s. Chalapathi Chit Fund (P) Ltd., Guntur

కల్లూరు వద్ద బొలేరో వాహనం బోల్తా .. 11 మందికి గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామానికి చెందిన కూలీలు బొలెరో వాహనంలో కూలి పనికి వెళ్తుండగా గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడి 11 మంది కూలీలు గాయపడ్డారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలు ప్రభుత్వఆసుపత్రికి తరలించారు, శింగనమల నియోజకవర్గం నాగలగుడ్డం తాండ గ్రామానికి చెందిన మహిళా కూలీలు, అనునిత్యం పనులకు వెళుతూ ఉంటారు, అందులో భాగంగా పామిడి మండలంలో సపోట కాయలను కోయటానికి కూలి పనులకు వెళ్లి పని ముగించుకొని తిరిగి వస్తున్న సమయంలో ఈ ఘటన జరిగినట్లు కూలీలు తెలిపారు. గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామ సమీపంలో 44వ నంబర్ జాతీయ రహదారిపై బొలేరో వాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో 11 మహిళా కూలీలకు త్రీవగాయాలు తగలడంతో హుటా హుటిన అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు, ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర అనంతపురం .. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ. బి.దేవి పేర్కొన్నారు. శనివారం తన ఛాంబర్‌లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. సినిమా థియేటర్, ఆకాశవాణి రేడియో దినసరి కార్యక్రమ ప్రసారాల్లో ఆయా కార్యక్రమాల విరామం మధ్యలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై తయారు చేయబడిన వీడియో, ఆడియో క్లిప్పింగులను ప్రసారం చేసి ఆడపిల్లల విలువ ప్రజలకు తెలియజేయా లన్నారు. జిల్లాలో లింగ నిష్పత్తిని , ఆడపిల్లల పుట్టుకను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బంది ద్వారా ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలిపేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇతర కమిటీ సభ్యులు తగు సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, ఎన్ హెచ్ఎం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి శంకర్, ఆర్‌బి ఎస్‌కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణ స్వామి, డాక్టర్ నిసార్ బేగం, డాక్టర్ రవి కుమార్ ,డాక్టర్ దీప్తి, డెమో త్యాగరాజు, గురుస్వామి, ఆర్డిటి అధికారి డాక్టర్ హరిణి, వేణు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర, కళ్యాణదుర్గం : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలోని ముదిగల్లు రోడ్డులోని లిటిల్ రోజెస్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణ, మండలంలోని ప్రజలు కంటి సమస్య ఉన్నవారు వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. కంటి ఆపరేషన్ అవసరమైతే కడప నగరంలోని పుష్పగిరి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని లైన్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు.

పాఠశాల ఆవరణలో కంప చెట్లు తొలగింపు

విశాలాంధ్ర, యాడికి : వేములపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చుట్టూ ఉన్న ముళ్ల పొదలు చాలా ఏపుగా పెరిగి విష పురుగులు వస్తే పాఠశాల విద్యార్థుల కు ఇబ్బందిగా ఉంటుందని స్థానిక తెలుగుదేశం నాయకులు రామచంద్రారెడ్డి తన సొంత ఖర్చులతో జేసిబితో కంపచెట్లు, పొదలను తొలగించారు. పాఠశాల ఉపాధ్యాయులు సమస్యను రామచంద్రారెడ్డికి తెలియపరచగా వెంటనే స్పందించినందుకు కృతజ్ఞతలు. తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్ర, లక్ష్మీనారాయణ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గద్దం బాలాజీ, స్థానిక 4వ వార్డు సభ్యులు కుళ్ళాయిస్వామి పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 23, ఫిబ్రవరి 2025

అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలివ్వాలి..

– సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు

విశాలాంధ్ర-పుట్టపర్తి: అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో గణేష్ కూడలి నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అర్హులైన పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు, ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి జీవో కూడా విడుదల చేశారని, ఇంతవరకు ఇళ్ల స్థలాలకు సంబంధించిన కార్యచరణ జరగలేదని వెంటనే ఇళ్ల స్థలాలు కు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు గ్రామాల్లో 3 సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ప్రకటించా రన్నారు. అర్హులందరూ కూడా గ్రామ వార్డు సచివాలయం దగ్గర తాసిల్దార్ ఆఫీస్‌లో కార్యాలయం దగ్గర అర్జీలు పట్టుకొని తిరుగుతున్న ఎక్కడ దరఖాస్తు ఫారాలు తీసుకోలేదని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వెంటనే కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. చాలా ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో అధికారులు నిర్లక్ష్యం కారణంగా పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారిందని ఇటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి పేదవానికి ఇంటి స్థలంతో పాటు పక్క గృహాన్ని కేటాయించాలన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఏఓకి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు జయలక్ష్మి, సీపీఐ పుట్టపర్తి పట్టణ కార్యదర్శి వినోద్, గంగాద్రి, తిరుపాలు, సాయి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పెనుకొండ నియోజకవర్గం లోని వివిధ మండలాలలో అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి వారికి నిధులు రావడంతో చెక్కులను రాష్ట్ర మంత్రి సవిత చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు మొత్తం 12 మందికి కాను 5,63,810 రూపాయలు మొత్తం చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కన్వీనర్లు పాల్గొన్నారు.

లబ్ధిదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించండి ..

సక్రమంగా బియ్యం పంపిణీ చేయండి

తహసీల్దార్ సౌజన్య లక్ష్మి

విశాలాంధ్ర-లేపాక్షి : గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రత్యేకంగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని సక్రమ మార్గంలో లబ్ధిదారులకు అందజేయాలని, ఎలాంటి అవకతవకలు జరిగిన వెంటనే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సౌజన్య లక్ష్మి సూచించారు. శనివారం మధ్యాహ్నం లేపాక్షి తహసీల్దార్ కార్యాలయంలో పౌరు సరఫరాల అధికారి మోహన్ నాయక్ ఆధ్వర్యంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతినెల పంపిణీ చేసే పేదల బియ్యాన్ని అందజేయడంలో బాధ్యతగా వ్యవహరించా లన్నారు. ఎండి ఆపరేటర్లను అనుసంధానం చేసుకొని పనిచేయాలన్నారు. ప్రతి దుకాణం వద్ద ధరల పట్టిక ఉండడంతోపాటు ప్రభుత్వం ఆదేశించిన అన్ని రోజులు కూడా డీలర్ అందుబాటులో ఉండాలన్నారు. సామాన్యుల నుండి ఎలాంటి ఫిర్యాదులు అందిన తక్షణమే వారిపై చర్యలు తీసుకోవడానికి వెనకాడనని హెచ్చరించారు. బాధ్యతగా బియ్యం పంపిణీ జరగాలని ఆదేశించారు.

పోలీస్ సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తాం.. ఎస్పీ రత్న

విశాలాంధ్ర-పుట్టపర్తి : పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ డిపిఓ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా లో పనిచేస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకునేందుకు డయల్ యువర్ డిపిఓ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని మొదటిసారి చేపట్టామని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ రత్న మాట్లాడుతూ ప్రతి నెల కు రెండు రోజులపాటు ఈ కార్యక్రమం జరుతుందని, సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయంలో వారికి పెండింగ్ ఉన్న సమస్యలు గురించి ఫిర్యాదు చేయవచ్చని, సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదులకు 15 రోజుల లోపు పరిష్కారం చూపబడుతుందని పేర్కొన్నారు . సిబ్బంది జీత భత్యాలు, సరెండర్ లీవ్స్, ఈఎల్ఎస్ మెడికల్ సెలవులు, హెచ్ఆర్ఏలు, ఇంక్రిమెంట్లు వంటి సమస్యలను వాట్సప్ మెసేజ్ ద్వారా కూడా పంపవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సుజాత, సూపరింటెండెంట్లు, సరస్వతి, మల్లికార్జున, సూర్యతేజ సిబ్బంది పాల్గొన్నారు.

డీలర్ల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మండలంలోని రేషన్ షాపు డీలర్ల సమస్యలు పరిష్కరించాలని క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో తహసీల్దార్, సిఎస్డిటిలతో 40 మంది డీలర్లతో సమావేశమై చర్చించారు. ఎండియు ఆపరేటర్లు, గత డీలర్లు రైస్ బఫర్ ఎక్కువ ఉంచార ని స్టాక్ పాయింట్ నుంచి తూకాలు లేకుండా బస్తాలు పంపుతున్నారని, ప్రజలకు పూర్తిస్థాయిలో రేషన్ అందివ్వలేకపోతున్నామని ఇలాంటి సమస్యలని పరిష్కరించాలని కోరారు.

30 పడకల ఆసుపత్రి భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

...ఎమ్మెల్యే సింధూరరెడ్డి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు మండల కేంద్రంలో నూతంగా నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి భవనాలను శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణం ఎందుకు ఆలస్యంగా నడుస్తుందని కాంట్రాక్టర్ రాజశేఖర్‌తో ఫోన్ ద్వారా ఆరా తీశారు. మిగిలిన పనులు త్వర తగితన పూర్తి చేసి బిల్డింగును స్వాధీనం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అదేవిధంగా అక్కడ ఆసుపత్రిలో గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో పైకప్పు అక్కడక్కడ శిథిలావస్థకు చేరుకుందని దీని వల్ల బిల్డింగ్ వర్షానికి కారుతోందని డాక్టర్ అశ్వర్థ నారాయణ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి దృష్టికి తెచ్చారు. తప్పకుండా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన మందు లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, నాయకులు ఎస్.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్, టిడిపి నాయకులు డిపో భాస్కర్, సర్ఫద్దిన్, మాజీ సర్పంచ్‌లు శివ, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి అండ

విశాలాంధ్ర-పుట్టపర్తి : నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద దిక్కుగా ఉంటారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని జానకీ కళ్యాణ మండపం వెనుకవైపు ఉన్న ఉప్పు కాజా హుస్సేన్ సతీమణి మహమ్మదాబి అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలి ఇంటికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్వయంగా వెళ్లారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష రూపాయల చెక్కును ఆ కుటుంబానికి అందజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన నిరుపేదలకు ఆసుపత్రిలో అయిన ఖర్చులను ప్రభుత్వం కొంత ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు అబ్దుల్ హుస్సేన్ టిడిపి నాయకులు నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

ఎఫ్‌డిఓ, శంకరయ్య

విశాలాంధ్ర, తాడిమర్రి : రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఫిష్ డెవలప్మెంట్ అధికారి శంకరయ్య పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో సుమారు 7 లక్షల పది వేల చేప పిల్లలను వదిలారు. ముందుగా సిబిఆర్ డ్యామ్‌లో గంగపూజ నిర్వహించారు. గంగాదేవికి పసుపు కుంకుమలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూలు పండ్లు, గాజులు సమర్పించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ మత్స్య సంపదను సృష్టించి వారి కుటుంబాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని అన్నారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో చేపల వేట ద్వారా సుమారు 500 పైగా కుటుంబాలు జీవిస్తున్నాయని వారికి అన్ని విధాల ప్రభుత్వం సహాయ సహకారాలు అందజేస్తుందని తెలిపారు.

డ్యామ్‌లో చేప పిల్లలను వదులుతున్న కూటమి నాయకులు

కార్యక్రమంలో ఏడి చంద్రశేఖర్‌రెడ్డి ఎఫ్ఏ, రామాంజనేయులు ఈఓఆర్‌డి విజయ శేఖర్ నాయుడు మత్స్యకార సంఘం అధ్యక్షులు శివన్న చౌడప్ప శివయ్య మాజీ అధ్యక్షులు రామకృష్ణతో పాటు బిజెపి మండలాధ్యక్షులు దేవర రామ్మోహన్ చింతల వన్నూరు రెడ్డి ఆర్వేటి ఆనంద్ బా సినేని రమణ వీర రాఘవ అనుగుత్తి రమణ బ్యాళ్ల పార్థసారథి ఆర్వేటి సదాశివ నారాయణస్వామి టిడిపి నాయకులు కప్పల గంగయ్య, బిల్లే చంద్రమోహన్ తాడుమర్రి బిజెపి నాయకుడు పాల్గొన్నారు.

చోరీ కేసులో 350 గ్రాముల బంగారం రికవరీ..

అంతర్రాష్ట్ర దొంగను పట్టిన పోలీసులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని నారాయణమ్మ కాలనీలో జనవరి 20న ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జునుడు ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితుడు సుహాన్ ఖాన్ అలియాస్ సమీర్ ఖాన్ ఈ నెల 13న పోలీసులు తుమ్మకూరులోని నిందితుడి నివాసంలో అరెస్టు చేశారు. ఈ మేరకు శనివారం పెనుకొండ సీఐ రాఘవన్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అనేక చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగ సుహాయల్ ఖాన్ అలియాస్ సమీర్ ఖాన్ అనంతపురంలోని గుల్జార్ పేటకు చెందినవారు. 30 ఏళ్ల క్రితం బెంగళూరుకు వలస వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. నిందితుడు రేచీకటి కారణంగా పట్టపగలే చోరీలకు పాల్పడు తున్నాడు. ఈ క్రమంలో పెనుకొండలోని నారాయణమ్మ కాలనీలో నివాసం ఉంటున్న నాగార్జునుడు ఇంట్లోచొరబడి 470 గ్రాముల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లాడు. బంగారు ఆభరణాలను కరిగించి 250 గ్రాములు బిస్కెట్లు తయారు చేసి హైదరాబాదులోని బంగారు దుకాణంలో విక్రయించి రూ.29 లక్షలు తీసుకున్నాడు. అదేవిధంగా ఫిబ్రవరి 3 తేదీన తిరుపతి జిల్లా కుప్పంలో కూడా ఇంట్లో చొరబడి బంగారం దొంగలించాడు. ఇతను దొంగలించిన ఆభరణాలను కరిగించి బిస్కెట్లుగా మార్చి అమ్ముకునేందుకు అవసరమైన యంత్ర పరికరాలను ఆన్లైన్ దుకాణాలు ఫ్లిప్కార్ట్, అమెజాన్ ద్వారా సమకూర్చుకున్నాడు. ఈ కేసులో ముద్దాయిని ఈనెల 13న అరెస్టు చేసి అదే రోజు కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు. అనంతరం పోలీస్ కస్టడీకి తీసుకొని దొంగలించబడిన బంగారం, దొంగత నానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నామని. ఈ కేసులో చురుగ్గా వ్యవహరిం చిన పెనుకొండ ఎస్సై వెంకటేశ్వర్లు, కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ రాజేష్, సిసిఎస్ సీఐ శివాంజనేయులు, ఎస్సై రాము, ఏఎస్ఐ మురళి, హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ, నాగరాజు,సుధాకర్, దస్తగిరి, రాము, ఆది, సిబ్బంది ని డీఎస్పీ వెంకటేశ్వర్లు, అభినందించారు.

లేపాక్షి ఆలయంలో బ్రహ్మరథోత్సవం

విశాలాంధ్ర-లేపాక్షి : మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా లేపాక్షిలోని శివ పార్వతుల బ్రహ్మరథోత్సవంను శనివారం ఉదయం ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్, గ్రామ సర్పంచ్ ఆదినారాయణతో పాటు గ్రామ పెద్దలు, తలారులు బస్టాండు ఆవరణంలోని ఊరేగింపు స్థానంలో ఉంచారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ రథోత్సవంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 25 నుండి మార్చి 1వ తేది వరకు లేపాక్షిలో మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ ఏడాది పెద్ద ఎత్తున మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగడమే కాకుండా రథోత్సవం ప్రత్యేక ఆకర్షణీయంగా నిలుస్తుందని చైర్మన్ పేర్కొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 1వ వార్డు గుడ్ షెడ్ కొట్టాలులో గల పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇవ్వాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఇళ్ల స్థలం లేని వారితో దరఖాస్తులను రాయించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఇచ్చిన ఒకటిన్నర సెంట్లు, గాను మూడు సెంట్లుగా, పట్టణాల్లో 1 సెంటు, గాను రెండు సెంట్లుగా చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇచ్చి, ఇసుక, సిమెంట్, ఇనుము ఇవ్వాలని, 10 సంవత్సరాల కాలం పాటు నివాసముంటున్న ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దరఖాస్తులు పూర్తి చేసి మార్చి 3తేదీన కలెక్టరేట్‌కు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడగ వెంకట నారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు,గుర్రం వెంకటస్వామి, మహిళా సమాఖ్య తరపున లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, పట్టణ నాయకులు, శ్రీనివాసులు, వేణుగోపాల్, కొండ,తదితరులు పాల్గొన్నారు,

ప్రశాంతంగా శివరాత్రి జరుపుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం : తాడిమర్రి మండలం చిల్లవారిపల్లె గ్రామంలో ఈనెల 26వ తేదీ నిర్వహించే శివరాత్రి ఉత్సవ వేడుకల్లో భాగంగా కాటి కోటేశ్వర స్వామి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో చిల్లవారిపల్లె కు సంబంధించిన ఏడు కులాల కాపుల వారితోనూ, వారి పెద్దలతోనూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డిఓతో పాటు ధర్మవరం డిఎస్పి హేమంత్‌కుమార్ పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2021లో జరిగిన ఘర్షణలు పునరావతం కాకూడదని, ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలని వారు తెలిపారు. సమస్య ఉత్పన్నం చేస్తే కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు ఎమ్మార్వో భాస్కర్‌రెడ్డి ఎంపీడీవో రంగారావు, తాడిమర్రి ఎస్సై, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లపై నిఘా ఉంటుంది

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు, పాత కేసుల్లో గల నిందితులకు టూటౌన్ సీఐ రెడ్డప్ప ఎస్పీ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రౌడీ షీటర్ల ప్రవర్తన పై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని, ఏ సందర్భంలోనూ ఎలాంటి గొడవలకు వెళ్లిన, సమస్యలు సృష్టించిన, ప్రేరేపించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. సత్ప్రవర్తనంతో నడుచుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.

ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల యొక్క ఆరవ తరగతి ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 75 రూపాయలు, ఓసి, బీసీ విద్యార్థులకు 150 రూపాయలు పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపారు. దరఖాస్తులు ఈనెల 24వ తేదీ నుండి మార్చి 31 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 20వ తేదీన ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు మా మోడల్ స్కూల్‌లోనే నిర్వహిస్తామని, మరిన్ని వివరాలకు 7981171568, 7799004659, 6305974274కు గాని సంప్రదించాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వాటర్ స్కీమ్ బోర్ స్టార్టర్ చోరీ

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని ఇనుగలూరు గ్రామ పంచాయతీలోని తోనసనపల్లి గ్రామ శివారులో త్రాగునీటి కోసం ఏర్పాటుచేసిన బోరు బావికి అమర్చిన స్టార్టర్ ను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం తెలవారుజామున దొంగలించినట్లు సర్పంచ్ మంజుల నటరాజ్, పంచాయతీ కార్యదర్శి రంగనాథ్ శనివారం స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్టార్టర్‌ను దొంగలించడం ఇది రెండవసారని, స్టార్టర్ల్ చోరికి గురి అవుతుండడంతో గ్రామంలో ప్రజలకు నీటి సమస్య ఏర్పడిందని తెలిపారు. అధికారులు చొరవ తీసుకొని దొంగతనాలను అరికట్టాలని కోరారు.

ఇంటింటా తడి పొడి చెత్త సేకరణ

విశాలాంధ్ర-హిందూపురం : మండలంలోని తూముకుంట, కిరికేరా, సంతెభిడు నూర్ గ్రామలను శనివారం డీపీఓ. సమత సందర్శించి చెత్త సేకరణ వివరాలను పిఆర్ వన్ యాప్‌లో నమోదు చేయాలని, గ్రామ ప్రజలకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఆమె వెంట సర్పంచులు రత్నమ్మచిక్కిరప్ప, వైఎస్. భాగ్యమ్మ మూర్తి, లలిత రాము, మాజీ జెడ్పిటిసి శ్రీరాములు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే కళాశాలలో అమ్మకు వందనం

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాలలో అమ్మకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటర్ రెండవ సంవత్సరం పిల్లలు తమ తల్లులకు వందనం చేస్తూ పాదాభివందనాలు చేసి ఆశీర్వాదం తీసుకుని తల్లి చేతు మీదుగా హాల్ టికెట్ విద్యార్థులు అందుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డలు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న కృతజ్ఞతగా కళాశాలకు 185 లీటర్లు ఫ్రిడ్జ్, ఎల్జి డీజే సౌండ్ సిస్టం,మిక్సీ,గ్రైండర్,స్పోర్ట్స్ డ్రం సెట్‌ను కళాశాల చైర్మన్ కృష్ణమూర్తికి అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్,ఏటీపీ లలిత, అధ్యాపకులు శ్రీనివాసులు, అనురాధ, శివలింగప్ప, లలిత, మంజుల, శైలజ, శ్వేత, దుర్గ, అర్చన, బోధనేతర సిబ్బంది సందాని, అశోక్,రవికుమార్‌పాల్గొన్నారు.

వాహనచోదకులు సీటు బెల్టు ధరించాలి

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలో మడకశిర, రోళ్ళ జాతీయ ప్రధాన రహదారి టోల్ ప్లాజా వద్ద శనివారం సాయంత్రం ఎస్సై వీరాంజనేయులు తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేపట్టారు. రికార్డులు సరిగా లేని వాహనాలకు హెల్మెట్ ధరించని వాహన చోదకులకు లైసెన్స్ లేనివారిని గుర్తించి జరిమానా విధించారు. వాహన చోదకులు సీట్ బెల్ట్ హెల్మెట్ ధరించాలని సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవా లన్నారు. మద్యం తాగి వాహనం నడపరాదన్నారు.

బీజేపీ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : బీజేపీ మండలాధ్యక్షులు ఇడగొట్టు వీరాంజనేయులు ఆధ్వర్యంలో శనివారం మండల కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శులు బూదిలి సుదర్శన్, మేకల శ్రీనివాసులు, కిసాన్ మోర్చా ఆర్గానిక్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా ఓబుళరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా కుంచెపు సురేష్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సురేష్ మాట్లాడుతూ... నాపై నమ్మకముంచి ఈ బాధ్యతలు అప్పగించిన, జిల్లా నాయకులకు మండల అధ్యక్షులు వీరాంజనేయులుకు సీనియర్ నాయకులు రంగారెడ్డి, అశ్వర్థప్పకు కార్యకర్త లకు ధన్యవాదాలు తెలిపారు. మండలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నంపల్లి రంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు అశ్వర్థప్ప,అమడగూరు మండల అధ్యక్షులు వేమనారాయణ, నల్లమాడ అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు మురళి, కిష్టప్ప, రమణయ్య, ఓబులేసు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఇక నుంచి చెత్త నుండి సంపద సృష్టి

విశాలాంధ్ర-నంబులపూలకుంట : ప్రతి రోజు గ్రామాలలో సేకరించిన చెత్త నుండి వచ్చే ఆదాయం పంచాయతీల అభివృద్ధికి వినియోగిస్తామని ఈవోఆర్డీ మాధవరెడ్డి పేర్కొన్నారు. శనివారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 15వ తేదీ నుండి మండలంలోని 14 పంచాయతీలలో ప్రతి ఇంటి నుండి పారిశుధ్య కార్మికుల ద్వారా చెత్తను సేకరించి, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేస్తున్నామన్నారు. తడి చెత్తను వర్మీ కంపోస్ట్‌కు, పొడి చెత్తను ప్రతి గురువారం అమ్మి గ్రామపంచాయతీ ఖాతాకు జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిరాటంకంగా జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు సోకకుండా తప్పకుండా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని పేర్కొన్నారు.

పారిశుద్ధ్య పనులపై అవగాహన..

విశాలాంధ్ర-బుక్కపట్నం : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు తడి చెత్త పొడి చెత్తపై శనివారం యానిమేటర్లకు, వివో సంఘాల లీడర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల లీడర్లు పారిశుద్ధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి చెత్త సంపద కేంద్రాల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. సర్పంచులు భాస్కర్‌రెడ్డి, నాగమణి ఈ ఓ ఆర్ డి అశోక్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులు కంటి పట్ల జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థులు కంటిపట్ల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సెల్వియా సాల్మాన్ తెలిపారు. శనివారం మాట్లాడుతూ పట్టణంలోని కొత్తపేట పరిధిలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు గతంలో కంటి పరీక్షలను ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప వైద్య చికిత్సలను అందించి కంటి లోపం ఉన్నవారు అందరికీ కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల చదువుకు కంటి భాగం ఎంతో ముఖ్యమని, ఆ కంటి చూపు సరిగా లేకున్నప్పుడు కంటి డాక్టర్ వద్ద వైద్య చికిత్సలు అందించుకోవడం ఉత్తమమైన పని అని తెలిపారు. అందుకే ప్రభుత్వం కంటి లోపం ఉన్నవారికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, సచివాలయ ఆరోగ్య కార్యకర్త మెహతాజ్, సిఓ. మారుతి కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలబైరవ స్వామి ఆలయానికి విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రేగాటపల్లి రోడ్డు వద్దగల కాలబైరవ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఈనెల 23, 24న దాతల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి తన వద్దకు వచ్చిన కాలబైరవ స్వామి కమిటీ వారికి తనవంతుగా రూ.5,016 లను విరాళంగా అందజేశారు. ఇప్పటికే డోలా రాజారెడ్డి ఆలయం, మాలధారణ వేసిన స్వాములకు, పేద కుటుంబాలకు, మృతి చెందిన కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తూ పట్టణ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. కమిటీ వారు డోలా రాజారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నేత్ర, అవయవ దానంపై అవగాహన సదస్సు



విశాలాంధ్ర-ధర్మవరం : నేత్ర, అవయవ దానంలపై శనివారం పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సంఘ సేవకురాలు డా.మారు జ్ఞాపకార్థం అవగాహన సదస్సు నిర్వహించామని ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో చౌడేశ్వరి దేవి సేవా సమితి ఆర్గనైజర్ బీరే శ్రీరాములు, రెడ్ క్రాస్ సంస్థ ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, డాక్టర్ సికిందర్, రెడ్ క్రాస్ యాక్టివిస్ట్ డాక్టర్ సత్య నిర్ధారణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ గోపాల్ నాయక్,డాక్టర్ చిట్టెమ్మ, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, కేత లోకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం



విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని చెరువు కట్ట, శివాలయం వీధిలో వెలసిన శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి ఆలయంలో సాయంత్రం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ శర్మ ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దాదాపు రెండు గంటలసేపు భక్తి వాతావరణంలో నెలకొన్నాయి. దాతల సహాయ సహకారాలతో ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించడం శుభదాయకమని అర్చకులు తెలిపారు. మానవుని ప్రయత్నానికి దైవ ఆశీస్సులు తప్పని సరిగా ఉంటేనే విజయవంతం అవుతుందన్నారు. వేద మంత్రాల నడుమ ప్రధాన అర్చకులు ద్వారకనాథ్ శర్మ వారి శిష్య బృందం నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవం విశేషంగా ఆకట్టుకుంది. ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్‌బాబు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి వేడుకలకు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పాలిటెక్నిక్ కళాశాలలో రక్తదానం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో హిందూపురం ఏరియా ఆసుపత్రి వారిచే రక్తదాన కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించామని ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. 31 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని, అపోహలకు తావివ్వరాదని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తిప్పయ్య, డీఎల్ఎటివో డాక్టర్ చంద్రిక, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నారాయణ, హెచ్ఐవి ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ మల్లికార్జున, శ్రీ హరిబాబు, అంజి పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 23, ఫిబ్రవరి 2025

మహాశివరాత్రి ఉత్సవాల గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండలో మహాశివరాత్రి ఉత్సవాలు భోగసముద్రం చెరువు దగ్గర 2 రోజులపాటు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం జరిగింది. 25వ తేదీ మహాశివరాత్రి పూజలకు అంకురార్పణ పవిత్ర కలశాలను పూజకి ఏర్పాటు చేయడం గణపతి పూజ గంగపూజ మొదలైన కార్యక్రమంలో మొదలు చేయబడును 26వ తేదీ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేకమైన పూజలు అభిషేకములు హెూమములు చేయబడును సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు మరియు రాత్రి 12 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు కాంతార సాంస్కృతిక నృత్య కార్యక్రమం కేరళ వాయిద్య బృందం వారిచే ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేయడం జరిగింది, భక్తులందరికీ తీర్థప్రసాదాలు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహా ధ్యాన యోగేశ్వర స్వామి సన్నిధానంలో శివరాత్రి జాగరణ చేసి భక్తులందరూ పునీతులు కావలసిందిగా భోగసముద్రం జల వాన పరిరక్షణ సమితి కమిటీ వారు తెలియజేయడం జరిగింది, అధ్యక్షులు పాపారాయుడు సెక్రటరీ రమేష్,రాయల్ ట్రెజరర్ రాజశేఖర్ రెడ్డి, గిరి,చంద్రమౌళి, శివరాం, వినోద్ కుమార్, హనుమంతరాయుడు,రాము,మిగతా సభ్యులందరూ భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని గోడ పత్రికలను కరపత్రాలను విడుదల చేశారు.

చేపల ఉత్పత్తి ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి కల్పిస్తాం

విశాలాంధ్ర–కొత్తచెరువు: చేపల ఉత్పత్తి ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి కల్పించి ఆ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పేర్కొన్నారు. కొత్తచెరువులోనే బుక్కపట్నం చెరువులోకి 1లక్షా 63 వేల చేప పిల్లలను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చెరువులోకి వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద చెరువు అయినా బుక్కపట్నం చెరువుకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు నింపి తే చుట్టుపక్కల ప్రాంతాల్లోని సుమారు 12వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. ఈ చెరువు విస్తీర్ణం 2200 కిలోమీటర్ల ఉంటుందని తెలిపారు. ఈ చెరువు పూర్తిగా నింపితే, అందులో ఉన్న చేపల వేటతో ఉపాధి పొందుతున్న మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. అంతేకాకుండా చేపల ఉత్పత్తియే కాకుండా చేపల ఎగుమత్తుతో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందన్నారు. మత్స్యకారులు తమ కుటుంబాలను పోషించుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు శ్రీనివాసులు, రామకృష్ణ టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎన్ శ్రీనివాసులు , జిల్లా కార్యదర్శి సామకోటీ ఆదినారాయణ , చేపల సంఘం అధ్యక్షులు మురళి, నాయకులు డిపో భాస్కర్, శివ, మంజు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడండి.. ప్రాణాలు కాపాడుకోండి..

నార్పల ఎస్ఐ సాగర్

విశాలాంధ్ర–నార్పల : ద్విచక్రవాహనదారులు రోడ్డు ప్రమా దాలకు గురైనప్పుడు ప్రాణాలతో బయటపడేందుకు హెల్మెట్ రక్షణగా నిలుస్తుందని ఎస్ఐ సాగర్ అన్నారు.ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు తమ కుటుంబ సభ్యులను గుర్తు చేసుకోవా లన్నారు. వాహనదారులు వాహనపత్రాలు తప్పకుండా కలిగి ఉండాలని, రోడ్డు నియమాలు తప్పని సరిగా పాటించాలని తెలిపారు. ఈ మధ్య కాలంలో హెల్మెట్ ధరించలేకపోవడం వలన ఎక్కువ సంఖ్యలో ఆక్సిడెంట్లలో ప్రాణాలను కోల్పోవాల్సి వస్తుందన్నారు.మీ కోసం మీ కుటుంబం ఉందని మర్చిపోకండి... మిమ్మల్ని నమ్ముకొని మీకోసం ఎదురు చూసే వాళ్ళ గురించి ఆలోచించండి. ప్రధానంగా యుక్త వయస్సులో అధిక స్పీడ్‌లో వెళ్లి ప్రమాదాల గురవుతున్నారు. పరిమితి మించి వాహనాలు నడపరాదన్నారు. మద్యం తాగి, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం వలన ప్రమాదాలు గురవుతున్నారని అన్నారు. ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలన్నారు. లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలను నిలుప వద్దని, రోడ్డు పక్కనే ప్రయాణికులను దింపాలని సూచించారు.

ఘనంగా మైలార లింగేశ్వర స్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర – అగళి : మండల పరిధిలోని మదూడి గ్రామంలో వెలసిన శ్రీ మైలార లింగేశ్వర స్వామి 13వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా చేపట్టారు. ఉదయం రుద్రాభిషేకం, గణపతి హెూమం, నవగ్రహ హెూమం, ప్రత్యేక హెూమ పూర్ణాహుతి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం తోపాటు అన్నదానం చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

విద్యుత్ లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర–గుడిబండ : మండల పరిధిలోని శంకరగల్లు గ్రామంలో తాగునీటి సౌకర్యం కోసం వేసిన బోరుబావికి విద్యుత్ సౌకర్యం కల్పించడంలో విద్యుత్ లైన్‌మాన్ ఘోరంగా విఫలమయ్యాడని స్థానిక సర్పంచ్ జయమ్మ, తనయుడు నరేంద్ర గ్రామ ప్రజలు లైన్‌మన్‌పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి బోరుబావికి ట్రాన్సుఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరితే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, దిక్కున్న చోట చెప్పుకోమని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని కావున ఉన్నతాధికారులు చొరవ తీసుకుని లైన్‌మన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మండల విద్యుత్ అధికారిని విశ్వనాథ్‌ను వివరణ కోరగా గ్రామంలో పర్యటించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

లోకోస్ వీఓ కట్ ఆఫ్ డేటాపై శిక్షణ

విశాలాంధ్ర–గుడిబండ: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మడకశిర గుడిబండ అమరాపురం రొళ్ల అగలి మండలాల యానిమేటర్లకు క్లస్టర్ కోఆర్డినేటర్లకు లోకోస్ వీఓ కట్ ఆఫ్ డేటా, నెల వారి లావాదేవీల పై 2 వ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏరియా కోఆర్డినేటర్ ఎస్.ఆర్ నాగరాజు పాల్గొని మాట్లాడుతూ చిత్తూరు జిల్లాకు చెందిన ఎస్.ఆర్.పి.ఎస్ సుజాత,ముబీనా,కదిరి నరసింహులు శిక్షణ నిర్వహించినట్లు అలాగే మండలాల వారీగా క్లస్టర్ కోఆర్డినేటర్ల,యానిమేటర్ల గ్రామ సంఘాలు కట్ ఆఫ్ డేటా నెలవారి లావాదేవీల అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఏపీఎంలు క్లస్టర్ కోఆర్డినేటర్లు,యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

పూజా కార్యక్రమాలలో పాల్గొన్న వైసీపీ సమన్వయకర్త దీపిక

విశాలాంధ్ర–హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని సి.చెర్లోపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గర్భాలయ సంప్రోక్షణ, శిఖర కలశ ప్రతిష్ట, హెూమాలు తదితర పూజా కార్యక్రమాలలో హిందూపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దీపిక పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దీపికను ఆశీర్వదించి, శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయలక్ష్మి, నాయకులు అశ్వర్థనారాయణ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరామ రెడ్డి, బసవనపల్లి ధనుంజయ రెడ్డి, జిల్లా కార్యదర్శి మానేసముద్రం గిరి, రాచపల్లి మహేంద్ర రెడ్డి, గుడ్డంపల్లి వేణుగోపాల్ యాదవ్, రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శబరీష్ రెడ్డి, కవితరెడ్డి, సిద్ధ గంగమ్మ పాల్గొన్నారు.

పోలీసుల సమస్యలు పరిష్కరిస్తాం

సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న

విశాలాంధ్ర–పుట్టపర్తి : పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి దయల్ యువర్ డిపిఓ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా లో పనిచేస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకునేందుకు దయల్ యువర్ డిపిఓ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని మొదటిసారి చేపట్టామని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ రత్న మాట్లాడుతూ ప్రతి నెల కు రెండు రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందని, సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయంలో వారికి పెండింగ్ ఉన్న సమస్యలు గురించి ఫిర్యాదు చేయవచ్చని, సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదులకు 15 రోజుల లోపు పరిష్కారం చూపబడుతుందని పేర్కొన్నారు . సిబ్బంది జీత భత్యాలు, సరెండర్ లీవ్స్, ఈఎల్ఎస్ మెడికల్ సెలవులు, హెచ్ఆర్ఏలు, ఇంక్రిమెంట్లు వంటి సమస్యలను వాట్సప్ మెసేజ్ ద్వారా కూడా పంపవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సుజాత, సూపరింటెండెంట్లు, సరస్వతి, మల్లికార్జున, సూర్యతేజ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బొమ్మనహాళ్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 24వ వార్షికోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనం గా నిర్వహించారు. ఈ వేడుకల సమావేశానికి అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ అన్నపూర్ణ, బొమ్మనహాళ్ ఎంఈఓలు వీరన్న, మలికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మనహాళ్ జూనియర్ కళాశాల గత రెండు సంవత్సరాల నుండి జిల్లాలోని ప్రథమస్థానంలో ఉత్తీర్ణత సాధించిందని గతంలో కూడా పలుమార్లు జిల్లాలో ప్రథమస్థానం సాధించిన ఘనత బొమ్మనహాళ్ కళాశాలకే దక్కుతుందని చెప్పారు. విద్యార్థులకు మంచి అవకాశాలను ప్రభుత్వం అందిస్తుందని కార్పోరేట్ కళాశాలలో కూడా జిల్లాలో ప్రథమస్థానాల్లో సందర్భాలు లేవని జిల్లా కేంద్రానికి మారుమూల బొమ్మనహాళ్ మండల కేంద్రంలో ఉన్న కళాశాలకు రావడం హర్షణీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, టీడీపీ నాయకులు పయ్యావుల నాగరాజు, పయ్యావుల అనిల్, లాలూస్వామి, అధ్యాపకులు హనుమంతనాయక్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

అయోడిన్ ఉప్పుపై ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం

విశాలాంధ్ర–శింగనమల : మండల పరిధిలోని తరిమెల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఐటీసీ వారి ఆశీర్వాద స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంను పరిశీలించడానికి ఢిల్లీ నుండి ఐజిడి ప్రతినిధి రోహిత్ పాండే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరిమెలలో పరిశీలించారు. అందులో భాగంగా సూక్ష్మ పోష్టిక ఆహారం గురించి అవగాహనా సెషన్స్, కళాజాత గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలకు చేస్తున్న అవగాహనా కార్యక్రమాలు పరిశీలించారు. ఫుడ్ పిరమిడ్, రోజు నా ప్లేట్ గురించి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం ఐజిడి జిల్లాకోఆర్డినేటర్ దర్గయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రోహిత్ పాండే మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఎదిగే పిల్లలు సూక్ష్మ పోష్టికహారం బాగా తీసుకోవాలని,రక్త హీనత వారు అయోడిన్ ఉప్పు వాడకం వల్ల ఎంతో ఉపయోగం ఉందని, పిల్లలు తెలివైన వారు పుట్టుతారని అంగ వైకల్యం రాకుండా ఉండాలంటే అయోడిన్ ఉప్పు సూక్ష్మ పోష్టికాహారం బాగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐజిడి స్టాఫ్ సుదర్శన్ రెడ్డి, మహమ్మద్, పోతులయ్య, రహేన, రమణమ్మ తరిమెల హెడ్ మాస్టర్ వెంకన్న యరగుంట్ల హెడ్ మాస్టర్ గురుకుమార్, స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి..

విశాలాంధ్ర–లేపాక్షి : పెనుగొండ పట్టణంలో నిర్వహించబోతున్న ఆరవ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబా వలి సూచించారు. శనివారం ఉదయం లేపాక్షి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ మహాసభలలో విద్యారంగా సమస్యలు. విద్యార్థులు సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కావాల్సిన పోరాటాలను రూపకల్పన చేసుకోవడం కోసం ఈ మహాసభలు వేదిక అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సందీష్ నాయకులు రాజేష్ నవీన్ త్రివేంద్ర తిలక్ పాల్గొన్నారు..

అవుట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలి..

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి



విశాలాంధ్ర అనంతపురం .. కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అనంతపురం ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని శనివారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం 26 వేలు కనీస వేతనం రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం అమలుచేయడం లేదన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆప్కాస్ రద్దు చేస్తామని ప్రయివేటు ఏజెన్సీలకు అప్పచెప్పుతా మంటున్నారు. ఆ పద్ధతి మానుకొని ప్రభుత్వ శాఖలే వేతనాలు ఇవ్వాలన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అసంఘటిత కార్మికులైన హమాలీ, ఆటో, వీధివ్యాపారు లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలన్నారు. ఇతర కార్మికుల సంస్యలపై ఈనెల 22,23,24 జరగాల్సిన ఏఐటీయూసీ జిల్లా శిక్షణా తరగతులు మార్చి 22,23, 24 తేదీలకు మార్పు చేస్తూ సమావేశంలో నిర్ణయించామన్నారు.మున్సిపల్, మెడికల్ కార్మికుల సమస్యలపై దశలవారీ ఆందోళనలు చేపడుతున్నామన్నారు. జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కృష్ణుడు, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు, జిల్లా కార్యదర్శులు చిరంజీవి, రాజులు పాల్గొన్నారు.

లక్ష్మి నరసింహ స్వామి నిర్మాణానికి సహాయం అందించిన రిపోర్టర్

విశాలాంధ్ర–నార్పల : స్థానిక లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలోని లక్ష్మీనరసింహస్వామి వారికి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నరసింహ రజిత యజ్ఞోపవేతం, ఆలయ నిర్మాణానికి 30 ట్రిప్పులు ఇసుక, 25 ట్రిప్పుల పునాది రాళ్లు, 15 ట్రిప్పుల మన్ను, తన సొంత ట్రాక్టర్ ద్వారా అందించారు. దేవాలయ నిర్మాణానికి తన వంతుగా ఇంతటి సహాయ సహకారాలు అందించిన నరసింహకు, ఆయన కుటుంబంపై ఆ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప స్వామి పూజారి బ్రహ్మేంద్రస్వామి ఆకాంక్షించారు.

వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

విశాలాంధ్ర–ఉరవకొండ : మండలంలోని పెన్నాహెూబిలం లక్ష్మీనంసింహ స్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాకే రమేష్ బాబు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుంభమేళ గంగాజలంతో ప్రజలకు పుణ్యస్నానాలు

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ భోగసముద్రం చెరువు నందు 23వ తేదీ గంగ యమున సరస్వతీ నదుల పవిత్ర పుణ్య జలాలను ప్రయాగ్రాజ్ పుణ్యక్షేత్రం నుంచి పెనుకొండ వాసులతో అక్కడి నుంచి పవిత్ర జలాలను తెప్పించి 23వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ఊరివాకీ ల ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర నుండి స్వామివారికి పూజ చేసి మేళ తాళాలతో పవిత్ర కలశాలతో భక్తులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి కలశాలను మోసే భాగ్యం అందరికీ కల్పించబడినది, అక్కడి నుండి ఊరేగింపుగా తీసుకువెళ్లి భోగసముద్రం చెరువు దగ్గర మహా శివలింగానికి అభిషేకం చేసి ఆ పవిత్ర జలాలను భోగసముద్రం చెరువులో కలిపి భక్తులందరి చేత మహా కుంభమేళా స్నానాన్ని చేయించడం జరుగుతుంది,చిన్నపిల్లలను ముసలి వాళ్లను చేతకాలేనివారు అక్కడికి వెళ్లి స్నానం చేయలేని వారికోసం ఈ అవకాశాన్ని పెనుకొండ పట్టణంలో భోగసముద్రం జల వన పరిరక్షణ సమితి వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యాన్ని ప్రజలందరూ తప్పకుండా వినియోగించుకుని పునీతులు కావాలని ఆహ్వానం పలుకుతున్నవారు, అధ్యక్షులు పాపానాయుడు సెక్రటరీ రాయల్ రమేష్, ట్రెజరర్ రాజశేఖర్ రెడ్డి,సభ్యులు చంద్రమౌళి, శివరాం వినోద్ కుమార్ రాము రవికుమార్ మురళి వారు తెలియజేశారు, ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న వారు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హిందూ దేవాలయాల సంఘాలు అన్నీ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

పొడిచెత్త, తడిచెత్తపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర –అగళి : పొడిచెత్త, తడిచెత్తపై సోమవారం ఈఓఆర్డి పద్మ పంచాయతీ కార్యదర్శి ఫణిరాజు ప్రజలకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని పి.బ్యాడిగెరా, మదూడి, హెచ్ డి.హళ్లి గ్రామపంచాయతీలో శనివారం స్పెషల్ డోర్ టు డోర్ గర్భజ్ కలెక్షన్ స్పెషల్ శానిటేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పి. బ్యాడిగెరా గ్రామపంచాయతీలో క్లాప్ మిత్ర నరసింహమూర్తి మధుడి గ్రామ పంచాయతీలో క్లాప్ మిత్రాలు రామాంజి, సిద్దలింగప్ప, హెచ్‌డి హళ్లి గ్రామపంచాయతీలోకి క్లాప్ మిత్ర ఈర నాగప్ప గాయిత్రి కాలనీ లలో ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన వస్తువులను వేరు వేరు గా సేకరించి ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ కు తరలించి శ్యాగ్రీగ్రేషన్ చేసి షెడ్ లోని వర్మీ తొట్టిలలో వేశారు. ఇకా నుండి గ్రామ ప్రజలు ప్రతి రోజు క్లాప్ మిత్ర ఇంటికి వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేసి ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల విస్తరణ అధికారి పద్మ పంచాయతీ కార్యదర్శి ఫణిరాజు, పాల్గొన్నారు.

ఆలయానికి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

విశాలాంధ్ర–లేపాక్షి : దుర్గ వీరభద్ర పాపినేశ్వర స్వాముల ఆలయానికి విద్యుత్ శాఖ అధికారులు శనివారం ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ను ఏర్పాటు చేసారు. ఆలయంకు ప్రత్యేకంగా 25 కేవిఏ విద్యుత్ ట్రాన్స్ పార్మర్ ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి వీలు కల్పించారు. ఏఈ వెంకటేశులు మాట్లాడుతు లేపాక్షి ఆలయంకు విచ్చేసే విఐపిలను దృష్టిలో వుంచుకోవడమే కాకుండా పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గతంలో ఆలయంతో పాటు ప్రజలకు, రైతులకు ఒకే ట్రాన్స్ ఫార్మర్ నుండి విద్యుత్ సరఫరా చేసే వారమని తెలిపారు. దీని వల్ల విఐపిలు దర్శనంకు వచ్చినప్పుడు మధ్యలో విద్యుత్ లేక ఇబ్బందులు పడుతుండే వారని, ప్రస్తుతం ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా దర్శించుకునే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. లైన్‌ఇన్‌స్పెక్టర్ సుదర్శన్, లైన్మెన్ షామిద్, ప్రభాకర్ ఉన్నారు..

మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకం చేపట్టాలి

విశాలాంధ్ర–ముదిగుబ్బ: తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలంలో ఉపాధి హామీ పనులు కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నిలిచిపోయాయి. కూటమి నాయకత్వంలో అనైక్యత ఉండటం, గతంలోకొంతమంది వైసీపీ కార్యకర్తలు కూటమిప్రభుత్వం లో చేరి ఫీల్డ్ అసిస్టెంట్లు,పదవులలో కుమ్మక్కవడం 2024 ఎన్నికల్లో కూటమికి వ్యతిరేకంగా పనిచేసినవారే ఇప్పుడు పదవుల కోసం లాబీయింగ్ చేస్తుండటంతో సమస్య మరింత తీవ్రతరం అయ్యింది. మంత్రిసత్యకుమార్ యాదవ్, టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్‌లు ఆదేశాల మేరకే ఫీల్డ్ అసిస్టెంట్ల జాబితా ప్రక్రియ నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ ఎంపీడీవో దివాకర్ తొ అవసరమైతే టెక్నికల్ అసిస్టెంట్ల సహాయంతో ఉపాధి హామీ పనులు కొనసాగించాలని కోరారు.

ప్రపంచ ఆలోచనా దినోత్సవం

విశాలాంధ్ర–లేపాక్షి : స్కౌట్ ఉద్యమ పితామహుడు బెడెన్ పవేల్ జన్మదిన సందర్భంగా మండలంలోని పులమతి పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రపంచ ఆలోచన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ప్రపంచంలోని యువతను ప్రేరేపించి వారిలో చైతన్యం తీసుకు రావడానికి ఈ దినోత్సవంను నిర్వహించుకున్నట్టు ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు పేర్కొన్నారు. పర్యావరణం, విద్య, లింగ సమానత్వం లాంటి సామాజిక సమస్యలపై పిల్లలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యాక్రమంలో స్కౌట్, గైడ్స్ విద్యార్థులు, స్కౌట్ మాస్టర్ అశ్వత్తనారాయణ, గైడ్ కెప్టెన్ రోజ్మేర్సీరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొడిచెత్త, తడిచెత్తపై అవగాహన



విశాలాంధ్ర–గుడిబండ : మండల కేంద్రంలో పొడిచేత్త,తడిచేత్త పై సర్పంచ్ కరుణాకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శిరెడ్డి ప్రకాష్, ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీలో శనివారం స్పెషల్ డోర్ టు డోర్ గర్భజ్ కలెక్షన్ స్పెషల్ శానిటేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన వస్తువులను వేరు వేరుగా సేకరించి ఎస్ డబ్ల్యూ పి సి షెడ్‌కు తరలించి శ్యాగ్రీగ్రేషన్ చేసి షెడ్‌లోని వర్మీ తొట్టిలలో వేయాలన్నారు. ప్రజలు ప్రతి రోజు క్లాప్ మిత్ర ఇంటికి వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలని అవగాహన కల్పించారు.